


# సినిమా-బజార్

www.cinemaabazar.com
Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు Cell: 8019014080 rambabumediahouse@gmail.com
శనివారం 09- మార్చి- 2024









www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper

ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శనివారం 09- మార్చి- 2024

## మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా బాలకృష్ణ 'ఎన్‌బీకే109'



అగ్ర కథానాయకుడు బాలకృష్ణ కెరీర్‌లో దూసుకుపోతున్నారు. 'అఖండ' 'వీరసింహా రెడ్డి' 'భగవంత్ కేసరి' చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలను సొంతం చేసుకున్నారు. దీంతో 'ఎన్‌బీకే109' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఆయన తాజా చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు.మహాశివరాత్రిని పురస్కరించుకొని ఫస్ట్‌గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ పక్కా మాస్ అవతారంలో పవర్‌ఫుల్‌గా కనిపించారు. 'సింహం నక్కల మీదకు వస్తే వార్ అవ్వదురా లఫూట్. ఇట్స్ కాల్డ్ హంటింగ్' అంటూ బాలకృష్ణ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భారీ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: విజయ్ కార్తీక్, సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, దర్శకత్వం: బాబీ కొల్లి.

## మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898 AD' నుంచి ప్రభాస్ 'భైరవ'గా పరిచయం



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ప్రస్తుతం ఎదురు చూస్తున్న సినిమా 'కల్కి 2898 ఏడీ'. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా మే 09న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి విడుదలైన దీని గ్లింప్స్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.ఇదిలావుంటే మహాశివరాత్రి కానుకగా మూవీ నుంచి ప్రభాస్ క్యారెక్టర్‌ను రివీల్ చేశారు మేకర్స్. ఈ సినిమాలో ప్రభాస్ భైరవ పాత్రలో కనిపించనున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. కాశీ భవిష్యత్తు వీధుల నుంచి భైరవని పరిచయం చేస్తున్నాం అంటూ మేకర్స్ రాసుకోచ్చారు. ఇక పోస్టర్ లో ప్రభాస్ లుక్ అదిరిపోయింది. స్టైలిష్ లుక్ లో ప్రభాస్ కనిపించాడు. ఫ్యుచర్ స్టైల్ గాగుల్స్, స్లీవ్ లెస్ డ్రెస్ .. కండలు తిరిగిన దేహంపై టాటూ, పోనీటైల్ హెయిర్.. వేరే లెవల్ ల్లో ఉన్నాడు.

## అల్లరి నరేష్ చేతుల మీదుగా 'తెప్ప సముద్రం ' టీజర్



బిగ్‌బాస్ ఫేం అర్జున్ అంబటి, చైతన్య రావు, కిషోరి దాత్రక్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'తెప్ప సముద్రం'. సతీష్ రాపోలు దర్శకత్వంలో నీరుకంటి మంజుల రాఘవేందర్ గౌడ్ నిర్మించారు. మహాశివరాత్రి సందర్భంగా చిత్ర టీజర్‌ను హీరో అల్లరి నరేష్ ఆవిష్క రిం చారు.అమ్మాయిల హత్యోదంతం నేపథ్యంలో టీజర్ ఉత్కంఠగా సాగింది. యథార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించామని చిత్ర బృం దం తెలిపింది. టీజర్ చాలా థ్రిల్లింగ్‌గా ఉందని అల్లరి నరేష్ తెలిపారు. ఏప్రిల్ 12న చిత్రాన్ని విడుదల చేయబోతున్నామని నిర్మాత పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: శేఖర్ పోచంపల్లి, సంగీతం: పీఆర్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సతీష్ రాపోలు.

## "సీతారాం సిత్రాలు" ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది: దర్శకుడు మారుతి.



రైజింగ్ హాండ్స్ ప్రొడక్షన్స్ నెంబర్ 1 గా తెరకెక్కుతున్న చిత్రం సీతారాం సిత్రాలు. లక్ష్మణ్ , భ్రమరాంబిక, కిశోరి దాత్రక్ హీరో హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా డి.నాగ శశిధర్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మన పాత రోజులను గుర్తు చేస్తూ... పెళ్లి విసిఆర్ క్యాసెట్స్ పై అల్లిన కథ సీతారాం చిత్రాలు. ఈ చిత్ర కాన్సెప్ట్ ట్రైలర్ ను దర్శకుడు మారుతి విడుదల చేశారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ... కొత్త కథ, కథనాలు ఉన్న సిని మాలు ఎప్పుడూ ప్రేక్షకాదరణ పొందుతాయి. సీతారాం చిత్రాలు టైటిల్, ట్రైలర్, బాగున్నాయి. సినిమా విజయం సాధించి అందరికి మంచి పేరు తెచ్చిపెట్టాలని కోరుకుంటు న్నాన న్నారు . షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ సినిమా త్వరలో థియేటర్స్ లో విడుదల కానుంది.






www.cinemaabazar.com
# సినిమా-బజార్
Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శనివారం 09- మార్చి- 2024

